

## ఆరేండ్ల కష్టం ఆ చందమామ

చిత్రం అన్నపేరు నిజంగా సార్థకం అయ్యే చిత్రరాజం ఇది. కథల్లోనూ, కలల్లోనూ మాత్రమే కనిపిస్తుందేమో అనిపించే ఈ అరుదైన దృశ్యాన్ని ఇలా క్లిక్‌మనిపించింది ఓ కెమెరా కన్ను. వెలుగులీనుతున్న అందమైన భవంతికి వెనకాల, కొండల చాటున నిలిచిన పున్నమి చంద్రుడు దర్శనమిస్తున్న ఇది ఇటలీలోని ట్యూరిన్ ప్రాంతం. ఆ దేశానికి చెందిన వలేరియో మినాటో అనే ఫొటోగ్రాఫర్ ఆరు సంవత్సరాలు కష్టపడి ఈ చిత్రాన్ని తీశాడు. చర్చి, కొండ, చంద్రుడు ఒకే వరుసలో వచ్చేందుకు భిన్న ప్రదేశాల నుంచి ప్రయత్నించాడాయన. ఇక్కడి మరో చిత్రమేమిటంటే మనకు నిండుచంద్రుడిలా కనిపిస్తున్నది నెలవంక మాత్రమే! ప్రత్యేక సమయంలో ప్రత్యేక కోణంలో తీయడం వల్ల ఈ అద్భుతం సాధ్యమైంది.